జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 30-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 295 పేజీలు: 4 వెల: రూ.7





## ఎక్సైజ్ అధికారులకు..
# నాగబంధనం

* ఆసుపత్రి, గుడి సమీపంలో మద్యం షాపు ఏర్పాటుకు రంగం సిద్ధం
* ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోని లిక్కర్ వ్యాపారి
* కొందరు ఎక్సైజ్ అధికారులకు కాసులు కుమ్మరింపు
* మౌనం వహిస్తున్న ఆ శాఖ ఉన్నతాధికారులు

**శ్రీకాకుళం క్రైం, మార్చి 29 (వార్త):**ఆసుపత్రి, గుడి, బడి... ఇలా ఏదీ అడ్డంకి కాదు ఆ మద్యం వ్యాపారికి. నిబంధనలు కూడా ఆయనకు వర్తించవు. కొందరు ఎక్సైజ్ అధికారులకు అడిగినంత ముడుపులు ఇస్తున్నామని, తాను ఎక్కడైనా షాపు పెట్టుకుంటానని ఆ లిక్కర్ వ్యాపారి నిర్భయంగా బయట చెబుతున్నాడు. అధికారపార్టీకి చెందిన నేతలకు సైతం కాసులు కుమ్మరించానని, తనను ఎవరూ ఏం చేయలేరని, తన వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయని చెబుతుండడంతో మనకెందుకులే అన్నట్టుగా కొందరు అధికారులు మౌనం దాలుస్తున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం నగరంలోని రైతు బజార్ దరి మీ సేవా కేంద్రానికి ఎదురుగా ఇటీవల ఏర్పాటు చేసిన మద్యం షాప్ ను అక్కడికి దగ్గరలోని ప్రధాన రహదారి పక్కకు మార్చేందుకు రంగం సిద్ధం అయింది. అక్కడే ఆసుపత్రి కూడా ఉంది. దీనిమీద శనివారం 'జాతీయ వార్త' ప్రచురించిన కథనం ఇటు ఎక్సైజ్ అధికారుల్లోనూ, అటు మద్యం వ్యాపారుల్లోనూ చర్చకు దారితీసింది. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు దీనిపై తూతూ మంత్రంగా విచారణ జరిపారని ఆ శాఖలో కొందరు గుసగుసలాడుకోవడం కనిపించింది. అయినా మద్యం షాపు ఏర్పాటును మాత్రం అధికారులు అడ్డుకోవడం లేదు. గీత కార్మికుల కోటాలో మద్యం షాపు దక్కించుకున్న లిక్కర్ వ్యాపారికి ఎక్సైజ్ అధికారులతో మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారిని తనకు తెలిసిన నాగబంధం విద్యతో మద్యం వ్యాపారి కట్టడి చేశాడు. అందుకే ఆసుపత్రికి అడుగు దూరంలో ఉన్నా మద్యం షాపు ఏర్పాటుకు ఎక్సైజ్ అధికారులు అనుమతులు ఇచ్చేసినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.

### జగన్నాథ... నీవే దిక్కు...

మద్యం షాపు ఏర్పాటు చేస్తున్న ప్రాంతానికి వంద మీటర్ల లోపే జగన్నాథస్వామి ఆలయం ఉంది. ప్రతి ఏటా జగన్నాథ రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇది కూడా ఎక్సైజ్ అధికారుల కళ్ళకు కనిపించలేదు. మద్యం షాపు ఏర్పాటుకు సంబంధించిన పనులు శనివారం శరవేగంగా జరిగాయి. దీనిని గమనిస్తున్న స్థానికులు జగన్నాథ నీవే దిక్కు అంటూ దండం పెడుతున్నారు.

### మరో ఆసుపత్రి అక్కడే..

ప్రధాన రహదారిని ఆనుకొని మద్యం షాపు ఏర్పాటు చేస్తున్నారు. దాని వెనుక ప్రాంతంలో మరో ఆసుపత్రి కూడా ఉంది. అది కూడా ఎక్సైజ్ అధికారులకు కనిపించలేదు. ఆ ఆసుపత్రికి రోజు భారీ సంఖ్యలో పేషెంట్లు వస్తుంటారు. అధునాతన సర్జరీలు కూడా అక్కడ జరుగుతుంటాయి. అయినా మద్యం షాపు యజమాని ఇవేవీ తనకు కనిపించవు అన్న రీతిలో పనులు చేసుకుపోతున్నారు. దీనిపై స్థానికులు, జగన్నాథస్వామి భక్తులు ఎక్సైజ్ కమిషనర్ కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అదే జరిగితే మద్యం షాప్ యజమానితో పాటు అతనికి సహకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు కూడా బలికాక తప్పదు.



## తెలుగువారి గౌరవాన్ని పెంచే పార్టీ..
# టీడీపీ

* దేశ, రాష్ట్ర రాజకీయాల్లో పార్టీది కీలకపాత్ర
* పార్టీ ఆవిర్భావం నుంచి పలుమార్లు అధికారంలోనే
* ప్రజల సంక్షేమానికి అనేక సంస్కరణలు
* ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే చంద్రబాబు
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* జిల్లావ్యాప్తంగా ఘనంగా టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం
* ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** తెలుగు వారి గౌరవాన్ని పెంచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏడు రోడ్ల కూడలి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకుముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ అధ్యక్షతన శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ నేతృత్వంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా అభ్యున్నతి, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పేద బడుగు, బలహీన వర్గాల వారికి ఉన్నత స్థానాన్ని తీసుకువెళ్లే ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి గొప్పతనం చాటి చెప్పే గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ తెలుగువారి మనుగడ, తెలుగు వారి ఆత్మ అభిమానం, తెలుగు వారి గౌరవం ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే పార్టీ టీడీపీ అని తెలిపారు. కార్యక్రమంలో అందవరపు జయంతి, మాదారపు వెంకటేష్, చౌదరి బాబ్జి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉగాది

* కిటకిటలాడిన మార్కెట్
* ధగధగ మెరిసిన బంగారు, దుస్తుల షాపులు
* ఆకాశాన్నంటిన మామిడి, కొబ్బరి, అరటి, తదితర పండ్ల ధరలు

**శ్రీకాకుళం, మార్చి 29 (వార్త):** ఉగాది పండగ అంటేనే తెలుగు వారి పండగ.. కొత్త ఆరంభాలను సూచించే పండగ.. కొత్త నూతన సంవత్సరంగా కూడా చెబుతారు. ఈ నూతన సంవత్సరం ప్రారంభం శ్రేయస్సుతోపాటు ఆనందంతో ముందుకు సాగాలని.. అందరూ కుటుంబ సభ్యులతో ఉగాది పండుగను చేసుకుంటారు. మామిడి ఆకులతో ఇల్లన్ని తోరణాలు అల్లి.. ఇష్ట దైవాన్ని కొలుస్తారు. కొత్త దుస్తులు ధరిస్తారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఇంటిల్లిపాది స్వీకరిస్తారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తారు. ఉగాది రోజున కొత్త వస్తువులు కొనడం ఆనవాయితీ. కొందరు బంగారం, మరికొందరు దుస్తులు, ఇలా ఎవరికి వారు తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకుంటారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాల్లోని బంగారం, దుస్తులు, ఎలక్ట్రానిక్ షాపులు విద్యుద్దీపాలతో ధగధగమెరుస్తున్నాయి. శ్రీకాకుళం పొట్టి శ్రీరాములు మార్కెట్, రైతుబజార్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. మామిడి కాయలు, వేపపువ్వు, మామిడి ఆకులు, ఇతర సామగ్రిని కొనుగోలు చేసే వారితో రద్దీగా మారింది.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక





## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కొరికాన

**ఎల్ఎన్ పేట, మార్చి 29(వార్త):** శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో తెలుగు వారి ఉగాది పండుగ చాలా ముఖ్యమైనది. కనుక ఈ ఉగాది పండుగ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు నియోజకవర్గం జనసేన నాయకురాలు కొరికాన భవాని, సుడా చైర్మన్ రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది వేళ కొత్త వసంతం అందరికీ కోటి సంతోషాలను తీసుకురావాలని, ప్రతీ ఒక్కరూ సుఖ శాంతులు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.



# అట్రాసిటీ చట్టాలను పటిష్టంగా అమలుచేయాలి

**-ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ**

**-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** అట్రాసిటీ చట్టాలను పటిష్టంగా అమలుపై, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టంపై జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీతో ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, నరసన్నపేట పేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తితో కలసి సమీక్ష నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులతో సమస్యలపై ఆరా తీశారు. సభ్యులు కొన్ని సమస్యలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అట్రాసిటీ కేసుల పరిష్కారం ఆలస్యం కాకూడదన్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ మబుగాం గ్రామంలో ఒక ఎస్సి అభ్యర్థి పై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న అతనిని ఉద్యోగం నుంచి తొలగించారని, ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ విశ్వ మోహన్ రెడ్డి గత సమావేశంలో అంశాల పై చేపట్టిన పనులు వివరించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై అడుగడా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర రావు, కెఆర్ఆర్సిసి ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణరావు, పలాస ఆర్డిఓ, జిల్లా పంచాయతీ అధికారిణి భారతి సౌజన్య, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారిణి ఇ అనురాధ, లీడ్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు దండాసి రాంబాబు, తోట రాములు, దాసరి తిరుమల రావు, కళింగపట్నం అప్పన్న, గేదెల రమణమూర్తి, బుడుమూరు వెంకట సత్యనారాయణ రాజు, వడ్డీ దళయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవనోపాధుల మెరుగుకు నూతన రుణ ప్రణాళిక



**మందస, మార్చి 29(వార్త):** స్వయం శక్తి సంఘాల్లో మహిళల కుటుంబ జీవనోపాదుల మెరుగుకే 2025-26వ సంవత్సరం నూతన ఋణ ప్రణాళికని, దీనిని సక్రమముగా వినియోగించుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులందరికీ వార్షిక క్రెడిట్, జీవనోపాదుల ప్రణాళికను తయారు చేసుకోవడానికి అదే సంఘాల నుంచి చురుకైన విద్యావంతులు, సంఘాల పట్ల అవగాహన, సేవాభావం ఉన్న వారిని ఎన్యుమరేటర్లుగా గుర్తించి వారికి యాన్యువల్ క్రెడిట్ అండ్ లైవ్లీ వుడ్ యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. మండల స్పెషల్ ఆఫీసర్ జి.శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి సంఘానికి జియో ఫ్యాన్సింగ్ చేయించి, సెర్ప్ వారి ఆదేశాల మేరకు అందరు సభ్యులు కు ఫేస్ రికగ్నిజేషన్ యాప్ లో నమోదు చేయించాలని తెలిపారు. ప్రతి సంఘ సభ్యురాలు కుటుంబ ప్రస్తుత ఆదాయ పరిస్థితిని గుర్తిస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వారికి కావలసిన జీవనోపాధి నిమిత్తం ఎంత లోన్ కావలెను అనే అంశాన్ని నిర్ధారించవలసి ఉన్నట్లు వివరించారు. ఈ ప్రణాళిక సక్రమముగా చేసిన ఎన్యూమేరేటర్లకు మీ పనితీరు ఆధారంగా భవిష్యత్తులో సంఘాలకు ఆడిట్ చేసే కమ్యూనిటీ ఆడిటర్లుగా నియమించి శిక్షణ ఇచ్చి మీకు కొన్ని గ్రామ సంఘాల బాధ్యతను అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సవరకాంతమ్మ, అందరు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వో.ఏ.లు, గ్రామ సంఘాల నుంచి ఎంపికైన ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ముందుకు సాగాలి

**మెళియాపుట్టి, మార్చి 29 (వార్త):** విద్యార్థులు విద్యార్థి దశనుండే క్రమశిక్షణతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖ అధికారులు ఎస్. దేవేందరరావు, ఎం. పద్మనాభంలు అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో నలంద పబ్లిక్ స్కూల్లో శనివారం నాడు ఉగాది వేడుకలతో యాన్యువల్ ఫంక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగ విశిష్టతను తెలియజేస్తూనే నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలు తదితర అన్ని రంగాలలో క్రమశిక్షణతో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు లింగాల సంజీవరావు మాట్లాడుతూ భవిష్యత్తులో అనుసరించవలసిన మార్గాలను విద్యార్థులకు తెలియపరిచారు. నలంద పాఠశాల ప్రిన్సిపాల్ జేజేఎస్ ప్రతాప్ మాట్లాడుతూ మా నలంద పాఠశాలలో మంచి విద్యను అందించడంతోపాటు అన్ని రంగాలలో వారు ముందుండేలా నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలియజేస్తూనే ఇటీవల కాలంలో ప్రభుత్వం నిర్వహించిన అబాకస్ పోటీలలో మా పాఠశాల విద్యార్థులు వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూడు దశాబ్దాల కాలంగా మమ్మల్ని ఆదరిస్తూ మా పాఠశాల ఉన్నతికి సూచనలు, సలహాలు అందిస్తు ముందుకు నడిపిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యాధికారిణి డాక్టర్ గ్రీష్మ, విశ్రాంత ఉపాధ్యాయులు ఎన్ని నూకయ్య మాస్టారు, యేచ్చిన రాజమోహన, తదితరులు అనేక అంశాలను మాట్లాడారు. ఆధ్యాత్మిక గురువు దుంప అప్పారావు భగవద్గీత ఆలాపన చేశారు.



లింగాల సంజీవరావు, యెన్ని నూకయ్య, యేచ్చిన మాస్టారులను సన్మానం చేసి, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు, వక్తలతోపాటు ఏఎస్ఐ అప్పన్న, సర్పంచు ప్రతినిధి వాసు, ఎంపీటీసీ ప్రతినిధి జైముని రావు, మాజీ సర్పంచ్ దుక్క చాణిక్య రెడ్డి, పోస్ట్మాస్టర్ తులసి కృష్ణ, జోష్ఠుల త్రినాధ రావు, ఉపాధ్యాయులు, హరినాథ్, మురళీమోహన్ పాత్రో , విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత లోక్ అదాలత్ సేవలపై అవగాహన



**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ వారి ఆదేశానుసారం స్థానిక న్యాయ సేవాధికార సంస్థ వద్ద న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. శాశ్వత లోక్ అదాలత్ అందిస్తున్న సేవలు అయినటువంటి రవాణా సేవలు, టెలిఫోన్ సేవలు, విద్యుత్, నీటి సరఫరా సంబంధించి, శానిటేషన్, వైద్య విద్య గ్రామీణ ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకింగ్ మరియు ఇతర ఆర్థిక సంస్థలకు సంబంధించి ప్రజా ప్రయోజనార్థ సేవలను శాశ్వత లోక్ అదాలత్ అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జ్ఞాన సువర్ణ రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు.



## ఆవు యజమానికి 15,000ఎక్స్‌గ్రేషియా

**పాతపట్నం, మార్చి 29 (వార్త):** తీమర గ్రామానికి చెందిన బైరి లక్ష్మణరావు అనే రైతు ఆవు దూడ గత డిసెంబర్‌లో జరిగిన పులి దాడిలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రభుత్వానికి విన్నవించడంతో ఈరోజు అటవీ శాఖ అధికారుల సమక్షంలో 15,000/- రూపాయలు చెక్కును రైతుకు అందజేశారు.ఎక్స్‌గ్రేషియో వచ్చినందుకు రైతుతో పాటు గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు

## శాంతినికేతన్ స్కూల్ లో ఉగాది వేడుకలు



**ఇచ్ఛాపురం, మార్చి 29(వార్త):** స్థానిక శాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముందస్తు ఉగాది వేడుకలు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ఉగాది వేడుకలలో స్కూల్ విద్యార్థి విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉగాది వేడుకలు సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అలంకరించిన వస్త్రధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఉగాది పచ్చడి గురించి విద్యార్థులు చాలా చక్కగా వివరించారు. ఉగాది పచ్చడి నీ అందరికీ పంచిపెట్టారు. చాలా చక్కగా మన తెలుగుదనం ఉట్టిపడేలా అలంకరించిన వస్త్రధారణచేసిన విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ సెక్రటరీ డి. ఇందిరా రెడ్డి బహుమతులను అందజేశారు. ఉగాది సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి 500 రూపాయలు రెండవ బహుమతి 300 రూపాయలు మూడవ బహుమతి 200 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె. సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర్, శ్రీధర్, పద్మజ, జయలక్ష్మి, మీనా, రవి, యశోద, శాంతి, సరోజ, ప్రమీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం



**పలాస, మార్చి 29(వార్త):** రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసేవారు అవుతారని శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి శత జయంతి వేడుకలలో భాగంగా ఉగాది పర్వదినము పురస్కరించుకుని ప్రాణదాత బ్లడ్ బాంక్ వారి సౌజన్యముతో శనివారం శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురము నందు బాబా దివ్యానుగ్రహముతో, 79 యూనిట్స్ రక్తం సేకరించారు. చంద్రబాబు ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ప్రజలకు ప్రాణదానం చేసినట్టు వారు అవుతారని, 18 ఏళ్ళు వచ్చిన వారంతా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని మనం చేసుకున్నారు. రక్తదానం చేయడం ద్వారా పవిత్రమైన ప్రాణాలు కాపాడవచ్చు అని చెప్పారు. ఈ పవిత్రమైన సేవా కార్యక్రమములో ఉప అధ్యక్షులు శ్రీను, కార్యదర్శి శరత్ బాబు, ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, ఉపాధ్యాయులు అనుదీప్, దాలేటి సర్, అరుణ్ సర్, మౌనిక, నవ్య, మమత పుర ప్రజలు ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ మానేజర్ సాయి, సమితి కన్వీనర్ ఇప్పిలి తిరుమల, జగదీష్, జిల్లా సాధన శిబిరం ఇంచార్జ్ జామి శ్రీను పాల్గొన్నారు.

## డొంకూరు లో పల్లె పండుగ

**ఇచ్ఛాపురం, మార్చి 29(వార్త):** డొంకూరు బీచ్ లో మత్స్యకారులందరూ పల్లే పండగ కార్యక్రమం నిర్వహించారు. జనసేన నాయకులు చీకటి కృష్ణ ఆధ్వర్యంలో కూటమి నేతలు పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధాన్ని తరిమికొట్టేందుకు డొంకురులో ఉన్న మత్స్యకారులు డొంకూరు గ్రామస్తులు యువత యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా హాజరయ్యారు. కోస్టల్ మెరైన్ డిపార్ట్మెంట్ బారువ సిఐ డివిజే రమేష్ కుమార్, ఎస్సై శ్రీనివాసరావు, ఈఎస్ఐ కోదండరావు, కానిస్టేబుల్ లు గ్రామ సర్పంచ్ ప్రతినిధి కళ్యాణ్, జనసేన పార్టీ నాయకులు చీకటి కృష్ణయ్య మరియు దున్న కూర్మారావు, శివంగి గణపతి జానకి రావు మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ చలపరాయి గురుమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రంజాన్ సందర్భంగా 31న గ్రీవెన్స్ రద్దు

**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** రంజాన్ పండుగను పురస్కరించుకుని మార్చి 31వ తేదీ (సోమవారం) ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. దీనివల్ల ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ఈసారి రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. అందువల్ల సంబంధిత ఫిర్యాదుదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## సీనియారిటీ జాబితా విడుదల

జిల్లాలో పదో తరగతి పరీక్షల మూల్యాంకనానికి సబ్జెక్టుల వారీగా సీనియారిటీ జాబితాలు విడుదల చేశారు. ఈ విధుల నుంచి మినహాయింపు కోరు వారు దరఖాస్తులు ఈ నెల 30న మధ్యాహ్నం 3 గంటల నుంచి 31న సాయం త్రం 5 గంటల వరకు క్యాంప్ కార్యాలయం, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శ్రీకా కుళం నందు ప్రత్యేక కౌంటర్లలో అందజేయాలి. 61 నుండి 62 ఏళ్ల వారు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు గలవారు, దివ్యాంగులు విధులు నుంచి మినహాయింపు కోరవచ్చనని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.




## డ్రైవర్లకు సర్టిఫికెట్లు అందజేత

**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శ్రీకాకుళం నందు శిక్షణ పూర్తి చేసుకున్న 19వ బ్యాచ్ డ్రైవర్లకు శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయకుమార్ శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలని, ఆర్టీసీలో డ్రైవింగ్ శిక్షణ తీసుకున్నందుకు వారంద రికీ కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఏప్రిల్ నెల మొదటి వారం లో 20వ బ్యాచ్ మొదలవుతుందని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగిన వారందరూ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని 40 రోజులు శిక్షణ తోపాటు మెకానికల్ వర్క్, యోగ, వ్యక్తిత్వ వికాసం, ట్రాఫిక్, రోడ్డు ట్రాఫిక్ రూల్స్ మొదలగు అన్నింటి మీద కూడా శిక్షణ ఇవ్వబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని, తదుపరి బ్యాచ్, ఫీజు ఇతర వివరాలు కోసం సంప్ర దించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో శ్రీకాకుళం 1, 2, టెక్కలి డిపో మేనేజర్లు అమరసింహుడు, రవిశంకర్ శర్మ, శ్రీనివాస్, శిక్షకుడు జి.ఎన్.రావు పాల్గొన్నారు.

## 2న కుంటికోటలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



**మందస, మార్చి 29(వార్త):** మందస మండలంలోని కుంటికోట గ్రామంలో గల కె.నారాయణ స్కూల్లో ఏప్రిల్ 2న క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్టు కరస్పాండెంట్ గుంట రోహిణీ శంకర్ చెప్పారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు శిబిరం నిర్వ హించబడుతుందన్నారు. మహిళలు, 12ఏళ్లు దాటిన బాలికలకు మాత్రమే స్క్రీనింగ్ చేయబడతుందన్నారు. విశాఖపట్నానికి చెందిన మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్కు నిపుణులతో శిబిరం నిర్వహించబడుతుందన్నారు. భారతదేశంలో 100 మంది మహిళల్లో ఇద్దరు ఏదో ఒక క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. ఎక్కువగా ఛాతీ, గర్భాశయ క్యాన్సర్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోనే శిబిరం నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని రోహిణీశంకర్ కోరారు.

## పదో తరగతి పరీక్ష 1కి వాయిదా

**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** శ్రీకాకుళం జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాయ బోవు విద్యార్థులకు తెలియజేయండి ఏమనగా రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాను సారం సోమవారం జరగవలసిన సాంఘిక శాస్త్రం పరీక్ష రంజాన్ పండుగ సంద ర్భంగా వాయిదా వేయడమైనది. 01.04.2025 మంగళవారం నాడు పరీక్ష యధావిధిగా జరుగుననీ ఇందుమూలముగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ తిరుమలచైతన్య తెలిపారు.

## సెలవు దినాల్లోనూ రిజిస్ట్రేషన్లు

**మందస, మార్చి 29(వార్త):** సెలవు దినాలలోనూ రిజిస్ట్రేషన్ చేయబడతాయని మందస సబ్ రిజిస్ట్రార్ రఘురాం పండా తెలిపారు. ఈనెల 30వ తేదిన ఆదివారం ఉగాధి, 31వ తేదిన రంజాన్ పండుగల నేపథ్యంలో సెలవు దినాలైనప్పటికీ ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా రిజిస్ట్రేషన్ సేవలు యధావిదిగా కొనసాగుతాయన్నారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు

## మండపల్లిలో వీహెచ్‌పీ సమావేశం

**ఇచ్ఛాపురం, మార్చి 29(వార్త):** విశ్వ హిందూపరిషత్ ఆధ్వర్యంలో ధర్మం, సంస్కృతి, సంప్రదాయంపై అవగాహన సమావేశం మండపల్లి లో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అనంతరావు ఆచారి గత కొంత కాలం గా అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకొని 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యటం జరిగింది. ఇందులో విశ్వ హిందూ సభ్యులు పాక దాస్, సదాశివుని శ్రీనివాస్ రావు, లోపింటీ సత్యం, ఉల్లాసి శ్యామ్ గౌరి దుర్గాజి , ధనపాన మోహన్, మాటూరి సూర్యం, శాడి జయరాంపాల్గొన్నారు. గ్రామస్తులు, గ్రామ పెద్దలు పిట్ట మావయ్య, పతిర్ల చంద్రశేఖర్, పతిర్ల వెంకటేష్, ఉమాకాంత్ బెహరా, సిబరన్ బెహరా, పతిర్ల భగీరధి, ఢిల్లీ బెహరా, జగన్ పాల్గొన్నారు.



# పోక్సో చట్టంపై విస్తృత ప్రచారం

**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** తప్పు జరిగిన తర్వాత బాధపడే కంటే జరగక ముందే చట్టాన్ని తెలుసుకొని వాటి త్రోవ లోకి వెళ్లకుండా ఉండేందుకు గాను ఫోక్సో చట్టంపై విస్తృత ప్రచారాన్ని పలువురు న్యాయమూర్తులు న్యాయ అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. స్థానిక నైరా లో గల అగ్రికల్చర్ కాలేజ్ లో ఎస్ ఎం ఫణి కుమార్ నాల్గవ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి. స్థానిక కొన్న వీధిలో గల గవర్నమెంట్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ 1 నందు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కెవిఎల్ హిమబిందు.స్థానిక కొన్న వీధిలో గల గవర్నమెంట్ గర్ల్స్ హాస్టల్ 2 నందు సిహెచ్ యుగంధర్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్. లైంగిక వేధింపుల చట్టంపై న్యాయ అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారుకాలానికి అనుగుణంగా మారుతున్న చట్టాలతో పాటుగా కొత్తగా వస్తున్న చట్టాల గురించి కూడా తెలుసుకొని ప్రజలు వాటిపట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే అతి భయంకరమైన పోక్సో చట్టం గురించి కూడా తెలుసుకొని వాటి బారిన పడకుండా ఉండాలని తెలిపారు. లైంగిక వేధింపులు చిన్నపిల్లల పట్ల దురుసుతనంతో పిల్లల ప్రైవేట్ పార్ట్స్ పైన చేతులు వేయడం కామెంట్స్ చేయడం లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు తెలిసి తెలియని వయసులో వారికి లోబరుచుకొని వారి యొక్క భవిష్యత్తుని నాశనం చేయకుండా ఉండాలని తెలిపారు. ఒకవేళ వాటికి పాల్పడితే కఠినమైన శిక్షలు చట్టంలో ఉన్నాయని వాటికి దూరంగా ఉండాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం నుండి కె ఆఫీసు, పి అంజనీ కుమార్, పి హర్షవర్ధన్, జి ఇందిరా ప్రసాద్ అడ్వకేట్, శ్రీ రఘురాం పబ్లిక్ ప్రాసిక్యూటర్, టి పద్మజ అడ్వకేట్, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**-ప్రజలకు మెరుగైన సేవలందించాలి**

**-ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల సేవలు భేష్**

**-ఎస్పీ మహేశ్వర రెడ్డి**




**ఎచ్చెర్ల, మార్చి 29(వార్త):** ఆర్మ్ రిజర్వు పోలీసులకు 14 రోజులపాటు నిర్వహించిన పునశ్చరణ తరగతుల (మొబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఎచ్చెర్ల పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన పరేడ్‌కు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా ఆర్మ్ రిజర్వు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ రోజూ ఆర్మ్ రిజర్వు పోలీసులు నిర్వహించే వివిధ రకాల విధులను, ఆయుధాల వినియోగంను ఈ మొబిలైజేషను ప్రక్రియలో భాగంగా పునశ్చరణ చేయడం, వాటికి అవసరమైన సాంకేతికతను జోడించడం జరిగింద న్నారు. జిల్లా పోలీసు శాఖలో ఆర్మ్ రిజర్వు విభాగం ముఖ్యమైనదని, శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖకు వెన్నుముఖగా నిలుస్తున్నదన్నారు. ఆర్మ్ రిజర్వు పోలీసులు ప్రతీ రోజూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తినే ఆహారం,శారీరక దారుఢ్యంను మెరుగుపర్చుకొనే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరి దృష్టి పోలీసు శాఖపై ఉంటుందని, ప్రజలు నిత్యం పోలీసుల తీరును గమనిస్తుంటారని,పోలీసులు అందరికి మార్గదర్శకంగా నిలిచే విధంగా ప్రవర్తించాలన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ మొబిలైజేషను (పునశ్చరణ) శిక్షణలో విఐపిల భద్రత,ఫైరింగు, మాబ్ ఆపరేషను, వ్యక్తిత్వ వికాశం,మస్కట్రీ డ్రిల్, అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్.చేయడం, రైట్ గేర్ ఆపరేషను,యోగ, శారీరక దారుఢ్యం పరీక్షలు వంటి అంశాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చామన్నారు.ఈ పునశ్చరణ తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులకు జిల్లా ఎస్పీ ప్రశంసించారు. మొబిలైజేషను ప్రక్రియతో ఆర్మ్ రిజర్వు పోలీసులు తమ వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి కోరారు.

డీ మొబిలైజేషను ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరేడు రిజర్వ్ ఇనస్పెక్టర్ కె.నర్సింగ రావు పరేడ్ కమాండరుగా వ్యవహించగా,ఆర్మ్ రిజర్వు సిబ్బంది పరేడ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ,డిఎస్పీ శేషాద్రి, ఆర్ఎస్ఐలు,ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కుట్ర పూరితంగా స్వర్ణమణిపై వేటు

**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపల్ కౌన్సిల్లో ఏకైక ఒరియా మైనార్టీ మహిళ కు ఉగాది కానుక గా ఆమె పదవికి ఎసరు పెట్టారు .ఉత్కల్ దివాస్ కు ఒకరోజు ముందే ఆమెను పదవి నుండి దించేశారు .అమావాస్య సెంటిమెంట్ తో ప్రతి నెల నిర్వహించే కౌన్సిల్ సమావేశం సంచలనం గా మారింది. స్టే తెచ్చుకునేందుకు కూడా వీలు లేకుండా రాత్రికి రాత్రే కూటమినేతలతో చీకటి కుట్రలో భాగంగా జరిగింది అనే విషయాలు బహిర్గతం అవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే ఇచ్ఛాపురం మునిసిపల్ వైస్ చైర్పర్సన్ లాభాల స్వర్ణ మణి ని వార్డు కౌన్సిలర్ పదవి మరియు వైస్ చైర్ పర్సన్ పదవికి అనర్హురాలు అంటూ కౌన్సిల్ ఆమోదం తెలిపింది .సొంత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో 17 మంది కౌన్సిలర్ సభ్యులు బలముండగా సొంత పార్టీ చైర్పర్సన్ ఈ అంశాన్ని ఏజెండాలో చేర్చి ఆమె పదవికి గండం పెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కర్ణుని చావుకు వంద కారణాలను చందంగా స్వర్ణ మని అనర్హత వేటుకి కూడా పలు కారణాలు ఉన్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆమెకు పదవి రావడానికి ప్రధాన కారణమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీని వీడడంతో స్వర్ణమని పై ఒక్కసారిగా బలం తగ్గడంతో ఆమెపై వేటుకి రంగం సిద్ధం చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి .గతంలో మాజీ ఎమ్మెల్యే లల్లు సహకారంతో చైర్ పర్సన్ గా పనిచేసిన స్వర్ణమని తర్వాత వైస్ చైర్ పర్సన్ గా పదవి కోరుకున్నప్పుడు తాను కౌన్సిల్లో ఎటువంటి ఫిర్యాదులు చేయనని లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయంలో ప్రమాణాలు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మాట తప్పని పార్టీలో మాట తప్పి మడం తిప్పిన స్వర్ణమని తన పేరుతో కాకుండా తన భర్త లాభాల శంకర కుమార్ పేరుతో సమాచార హక్కు చట్టం ద్వారా పిటిషన్లు వేసి కౌన్సిల్లో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది కాస్త చైర్పర్సన్ రాజ్యలక్ష్మికి ఆమె భర్త సంతుకు మింగుడుపడని విషయం. ఎలాగైనా స్వర్ణమని పీడ విరమించుకోవాలని ఈ చర్యలకు పాల్పడినట్లు తెలుస్తోంది .ప్రతినెల కౌన్సిల్ సమావేశంలో చర్చించే అంశాలను ఎజెండాలో పొందుపరిచే ముందు షాడో సమావేశం నిర్వహించి కౌన్సిల్ సభ్యులందరికీ తెలియజేసేవారు. ఇంతటి కీలకమైన అంశాన్ని కౌన్సిల్లో చర్చించకుండా టేబుల్ ఏజెండాగా రహస్యంగా ఆఘ మేఘాలు మీద తేవడం తోటి కౌన్సిలర్లు కి కూడా సమాచారం లేకపోవడం సంచలనం రేకెత్తించింది .తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లకు మాత్రం ముందుగానే సమాచారం ఉన్నట్లు తమ డీసెంట్ కు సిద్ధంగా ఉన్నట్లు ఒక్కసారిగా లేవడంతో పలు అనుమానాలకు తావిచ్చింది. ఇదే విషయమై నియోజకవర్గ సమన్వయకర్త జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ ద్వారా చైర్పర్సన్ రాజ్యలక్ష్మి కి ఫోన్ లో సమాచారం కోరగా అటువంటిదేమీ లేదని చెప్పి అకస్మాత్తుగా టేబుల్ ఎజెండా లో పెట్టి ఆమోదించడంపై తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి రాజ్యలక్ష్మి ఆమె భర్త సంతు కుట్రపన్నారనే ఆరోపణల ను స్వర్ణమని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పట్టణ నేత ఇంట్లో ఆ పార్టీ కౌన్సిలర్లకు మున్సిపాలిటీకి చెందిన ఒక అధికారి షాడో సమావేశం నిర్వహించి కౌన్సిల్ లో వ్యవహరించాల్సిన తీరుపై ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓ దైవ కార్యక్రమానికి ఆహ్వానం కోసం వెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకుడు తెలుగుదేశం నేతలతో ఇదే విషయమై గంటపాటు రహస్య మంతనాలు జరిపినట్లు కూడా సమాచారం. ఇక పార్టీ నుండికూడా పెద్దగా అండదండలు లేకపోవడానికి ఆమె వ్యక్తిగత చేష్టలే ఆమెకు శాపం గా మారాయని



భావిస్తున్నారు .ఇంటి ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నెలకు అయిదు లేదా ఆరు కార్యక్రమాలు జరిగితే ఏ ఒక్క కార్యక్రమానికి హాజరు కాకపోవడం పైగా తనకు సమాచారం లేదనో, ముందుగా చెప్పలేదనో, పదినిమిషాలు ముందు చెప్పారని, ఏదో ఒక సాకుతో పార్టీ కార్యక్రమాలకు డుమ్మా కొట్టడం పార్టీ పెద్దల అండదండలు లేకపోవడం ఈ ఘటన కు కారణంగా తెలుస్తుంది. జరగబోయే విషయాన్ని ముందుగానే ఆ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ కన్నబాబుకు మొత్తం సమస్య వివరించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇటీవల టాక్సీ స్టాండ్ లో జరిగిన గొడవ ఈ అంశానికి బీజం వేసినట్లు తెలుస్తోంది. గతంలో కూడా ఇదే తరహా సంఘటనలో కేసులు అనుభవించిన స్వర్ణమని సానుభూతి పొందారు. మరల మరోసారి మహిళా అని చూడకుండా మైనార్టీ వర్గానికి చెందిన స్వర్ణమని ని ఉగాది కానుక గా పదవి నుండి తొలగించడం ఆ వర్గాల్లో ఆందోళన కలిగిస్తుంది. ఏప్రిల్ 1 ఒడిస్సా రాష్ట్ర అవతార దినోత్సవం నకు రెండు రోజుల ముందే ఓరియా మైనారిటీ మహిళలకు పదవి నుండి తప్పించడం సర్వత్ర చర్చనీయాంశం అయింది.

## 31న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు




**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని 31 వ తేదీన (సోమవారం) రంజాన్ (ప్రభుత్వ సెలవు దినం) పండుగ అయినందున" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలు ఖర్చు చేసి జిల్లా కేంద్రం గా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.



**గార, మార్చి 29 (వార్త):** గార మండల పరిధిలోని వాడ వాడలా తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీల పరిధిలోని ముఖ్య గ్రామాల్లో తెదేపా జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టియా నందమూరి తారకరామారావు 1983లో తెదేపా ను స్థాపించారాని వారు పేర్కొన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని వారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేదరికం నిర్మూళన, యువతకు ఉద్యోగ కల్పన, భవిష్యత్తు తరాలకు సాంకేతిక పరిజ్ఞానం వంటి అభివృద్ధిపై దృష్టిసారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని వారు కొనియాడారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమం లో పలువురు ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**పలాస, మార్చి 29(వార్త):** తెలుగుదేశం ప్రజల పార్టీ అని ఆ పార్టీ ప్రభంజనాన్ని ఆపడం ఎవరి తరం కూడా కాదని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వాడవాడల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి ప్రపంచ రికార్డు సాధించారన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న నందమూరి తారక రామారావు ప్రేరణతో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మూలస్థంభాలు గా నిలిచి 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి సాగనంపి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేసి తెలుగు వారి పౌరుషం చాటి చెప్పారు. వేడుకల్లో తెలుగు దేశం పార్టీ నాయకులు బడ్డ నాగరాజు, మల్లా శ్రీనివాసరావు, పీరుకట్ల విఠల్, అంబటి ఆదినారా యణ, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, చంద్రశేఖర్ త్యాడి, పెద్ద సంఖ్యలో టిడిపి అభిమానులు తదిత రులు పాల్గొన్నారు.

కిష్టపురం గ్రామంలోలి తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ ము సందర్భముగా కిష్టపురం, గరుడకండి , గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శ్రీశైన సాధికారిక కమిటీ మెంబర్ కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ రామారావు, నాయకరావు సత్యవతి, హేమ సుందర్ ,సంతోష్, వాసు, పాపారావు, సీతారాం తదితరులు పాల్గొన్నా రు. బొడ్డపాడులో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు మండల తెలుగు యువత నాయకులుకె ఢిల్లీరావు తెలియజేశారు. బొడ్డపాడు గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు




# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**మెళియాపుట్టి, మార్చి 29 (వార్త):** దేశం పార్టీ ఆవిర్భవించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మండలంలో గ్రామ గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తదుపరి తెలుగుదేశం పార్టీ జెండా శనివారం నాడు ఆవిష్కరించారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి, పీహెచ్సీ మాజీ చైర్మన్ బస్వ భాస్కర్ రావుల ఆధ్వర్యంలో పార్టీ జెండా వేరువేరుగా ఆవిష్కరించారు. వసుంధరలో మాజీ మండలధ్యక్షులు సలాన మోహన్ రావు, బందపల్లి గ్రామంలో మాజీ మండల ఉపాధ్యక్షులు దినకర్ లతో పాటు మండలంలో ప్రతి గ్రామాల్లో ఆయా నాయకుల ఆధ్వర్యంలో దేశం పార్టీ జెండా పార్టీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సీనియర్ కార్యకర్తలు నక్కల సీతయ్య రెడ్డి, దుక్క జోగారావు రెడ్డి, నరసింహ పాత్రో, కాళ్ళ రామ్మూర్తి, మాడుగుల బుచ్చిరాజు తదితరులను దుశ్శాలువాలతో కప్పి ఘనంగా సత్కరించి మెమొంటోలను అందించారు. గ్రామాలలో జరిగే జెండా పండుగ ఆవిష్కరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**సంతబొమ్మాళి, మార్చి 29(వార్త):** మండలంలో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మర్రిపాడు లో గ్రామ సర్పంచ్ ప్రతినిధి మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ జండా ఆవిష్కరించి పార్టీ స్థాపన నుండి నీటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలో నౌపడలో జెండా ఆవిష్కరణలో టీడీపీ నాయ కులు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. జెండా ఆవిష్కర ణకు తనను ఆహ్వానించి, రాకుండానే జెండాను ఎగరవేయ డం ఏమిటంటే టీడీపీ సీనియర్ నాయకుడు చెన్నూరు గౌరీవరప్రసాద్ బాబ్జి నిలదీశారు. ఇది వ్యక్తిగత కార్యక్రమం కాదని పార్టీ కార్యక్రమాం అని నీ ఇష్టం వచ్చినప్పుడు వస్తే ఇక్కడ గంటలు తరబడి ఎవరు నిరీక్షణ చేయరని టీడీపీ కార్యకర్త మహంతి రాజు సమాధానం ఇచ్చారు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగి పరుష పదజా లంతో దూషించుకున్నారు. అక్కడ ఉన్న మిగిలిన టీడీపీ నాయకులు సర్ది చెప్పి పంపడంతో వివాదం సద్దుమణిగింది.



### మందస మండలంలో ..

**మందస, మార్చి 29(వార్త):** మందస మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మందస, హరిపురం బాలిగాంజంక్షన్ లలో రామన్న, లచ్చన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లొహరిబంద, నల్లబొడ్లూరు, కొత్తపేట, గొల్లలపాలెం, సువర్ణపురం, చిన్నబరంపురం, బాలిగాం తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, ప్రముఖ పారిశ్రామికవేత్త జీకేనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బమ్మిడి కర్రయ్య ,మామిడి తాతారావు డుంకురు తిరుపతి, రాజాన మహేష్, గార కృష్ణారావు, బైరిశెట్టి గున్నయ్య, పుల్ల వాసు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### 31డివిజన్‌లో విభూది సూరిబాబు ఆధ్వర్యంలో..



**శ్రీకాకుళం, మార్చి 29(వార్త):** టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం 31 డివిజన్ లో ఇంచార్జి విభూతి సూరి బాబు ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండా ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డివిజన్ లో నాయకులు, కార్యకర్తలు సమక్షం లో జరుపుకున్నామ నీ చెప్పారు.అలాగే అన్న నందమూరి తారక రామారావు , పార్టీ అభిమానులను కళావతి ,సుదర్శన రావు లను సూరిబాబు శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమం లో చింతు సుధాకర రావు, ప్రధాన విజయ రామ్, ఎస్ శ్రీనివాసరావు,శంకరరావు,జయరాం, రమణ మూర్తి,సుభాస్, మణి, ప్రమీల, జయ లక్ష్మీ, రమణ తదితరులున్నారు.

### టీడీపీ సీనియర్ నాయకులకు సత్కారం ..

**పలాస, మార్చి 29(వార్త):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విట్టల్ రావుని కూడా రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కలమట వెంకటరమణ, స్థానిక శాసనసభ్యులు గుండు శంకర్ చేతుల మీదుగా సత్కరించారు. పలాస టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు పలాస మండలం బ్రాహ్మణతర్లా యర్ర శిమ్మన్న, మందస మండలం, హరిపురం, సింగుపురం పాపారావు, పలాస - కాశీబుగ్గ మున్సిపాలిటీ అంబటి కృష్ణమూర్తి, వజ్రపుకొత్తూరు మండలం, గరుడబద్ర కోనేరు ఆదినారాయణలు ఘనముగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జా బాబురావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా. డొక్కరి సతీష్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మామిడి శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు పరామర్శ

**ఎల్‌ఎన్‌పేట/హిరమండలం, మార్చి 29 (వార్త):** పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం, గలవెల్లి గ్రామంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ చిన్నాన్న మామిడి రామారావు ఇటీవల అకాల మరణం చెందారు. ఆయన కుటుంబ సభ్యులను పాతపట్నం నియోజకవర్గ కొత్తూరు, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్‌ఎన్‌పేట, పాతపట్నం వైకాపా నాయకులు, కార్యకర్తలు శనివారం పరామర్శించారు.



# మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ స్వర్ణమణిపై అనర్హత వేటు

*** నాటకీయ పరిణామాల మధ్య కౌన్సిల్లో ఆమోదం * రహస్యంగా టేబుల్ ఎజెండాలో అంశం**

*** ద్విపాత్రాభినయం పోషించిన తెలుగుదేశం పార్టీ * సొంత పార్టీ కౌన్సిలర్లే ఓటు వేసిన వైనం**

**ఇచ్ఛాపురం, మార్చి 29 (వార్త):** ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లాభాల స్వర్ణమణి పై అనర్హత వేటు పడింది. ఆమె కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్పర్సన్ పదవికి అనర్హురాలంటూ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈ అంశం తీవ్ర చర్చనీయాంశం అయింది. మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టేబుల్ ఎజెండాగా వైస్ చైర్ పర్సన్ స్వర్ణమణి అనర్హత అంశాన్ని కౌన్సిల్ ముందుకు తీసుకువచ్చారు. గత నెలలో అప్పటి ఇంచార్జ్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వినయ్ ప్రసాద్ ఇచ్చిన షోకాజ్ నోటీసు మేరకు స్వర్ణమణి సమాధానం ఇచ్చారు. అనంతరం ఈ అంశాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే కౌన్సిల్లో అదే టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ ప్రసాద్ వివరణ ఇచ్చారు. స్వర్ణమణి గత కొన్ని ఏళ్ళుగా వ్యక్తిగత స్వలాభాల కోసం పనిచేస్తున్నారని , చాలామంది వ్యక్తుల బిల్డింగ్ నిర్మాణాలపై ఫిర్యాదులు చేస్తున్నారని, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు పెడుతున్నారని, అనంతరం ఏదో లబ్ది పొందాక ఉపసంహరించుకుంటున్నారని చెప్పారు. తనకు కావాల్సిన వ్యక్తుల నిర్మాణాలు విషయంలో చూసిచూడనట్టు వ్యవహరించాలని ఫోన్ చేస్తున్నారని ఆడియో రికార్డింగ్‌లు కూడా ఉన్నాయని సంబంధిత ఆధారాలు తీసుకువచ్చారు. కొన్ని ఆధారాల్లో కౌన్సిల్ ముందు ఉంచారు. ఇదే అంశంపై తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బచ్చు జగన్ స్వర్ణమణి తరపున తీవ్రంగా వాదించారు. స్థానిక సంస్థల సభ్యురాలిపై అనర్హత






వేటు వేసేందుకు ఆదరాబాదరాగా రహస్యంగా టేబుల్ ఎజెండాలో తీసుకు రావడం ఏమిటని నిలదీశారు. అయినప్పటికీ చైర్ పర్సన్ ఇవేమీ పట్టించుకోకుండా ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఇదే అంశం చర్చ ప్రారంభం కాగానే తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు డీసెంట్ ఇస్తున్నామని బయటకు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా రెండుసార్లు చైర్ పర్సన్ వారి అడ్డుకొని సభలో ఉంచారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ ఓటింగ్ నిర్వహించాలని పట్టుపట్టుగా తెలుగుదేశం పార్టీ నుంచి కూడా ముగ్గురు చేతులెత్తే ప్రయత్నం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కేవలం ముగ్గురు మాత్రమే చేతులెత్తినప్పటికీ ఓటింగ్ ప్రక్రియ పూర్తికాకుండానే అంశాన్ని ఆమోదిస్తున్నట్లు చైర్ పర్సన్ ప్రకటించారు. అనంతరం బయటికి తెలుగుదేశం కౌన్సిలర్లు మరో మారు లోపలికి వచ్చి తాము కూడా ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ నుండి కాళ్ల దిలీప్ యాదవ్, పత్రి తవిటయ్య, గేదెల శేఖర్ చేతిలు ఎత్తి ఓటు వేయగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పరపటి మంజులత ,నీలాపు లక్ష్మి, బుడ్డేపు ఆదిలక్ష్మి, సుగ్గు ప్రేమ్ కుమార్ లు చేతులెత్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి గువ్వాడ ప్రదీప్ కుమార్, పల్లంటి మధు మూర్తిలు గైర్హాజరయ్యారు మరో కౌన్సిలర్ పిలక ఈశ్వరి సభకు హాజరై మధ్యలోనే వెళ్లిపోయారు.

### ఇది చెల్లదు..



ఈ విషయమై లాభాల స్వర్ణమణి మాట్లాడుతూ తాను మున్సిపాలిటీ అవినీతిపై పోరాటం చేస్తున్నందున చైర్పర్సన్ రాజ్యలక్ష్మి ఆమె భర్త పిలక సంతు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే బెందాలం అశోక్‌తో చేతులు కలిపి టౌన్ ప్లానింగ్ అధికారితో చక్రం తిప్పి తనపై అనర్హత వేటు వేశారని చట్ట పరంగా ఇది చెల్లదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమినేతలతో చైర్పర్సన్ భార్యభర్తలు చట్టపట్టలేసుకుంటున్న వైనాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

# ఉపాధిలో అవినీతి

*** పనుల్లో అక్రమాలు**
*** లెక్క తేలని రూ.4 కోట్ల 33 లక్షలు నిధులు**
*** బట్టబయలు చేసిన సోషల్ ఆడిట్ బృందాలు**
*** సిబ్బందిపై డ్వామా పీడీ ఆగ్రహం**

**సంతబొమ్మాళి, మార్చి 29 (వార్త):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో వేతనదారులకు వంద రోజులు పని కల్పించాలని మీకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తుంటే మీరు వేతనదారులకు పని కల్పించకుండా ఏం చేస్తున్నారంటూ ఉపాధి సిబ్బందిపై డ్వామా పీడీ బి.సుధాకర్ మండిపడ్డారు. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో చేపట్టిన 26 కోట్ల 22 లక్షల 19 వేల 993 రూపాయల ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ ప్రజావేదిక స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం నిర్వహించారు. ఈనెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకు సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లో తనిఖీలను నిర్వహించి ఉపాధి పనుల్లో రూ. 4 కోట్ల 33 లక్షలు అవినీతిని బట్టబయలు చేశారు. మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో కొలతల్లో భారీ వ్యత్యాసం ఉండడంతో లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లు సోషల్ ఆడిట్ బృందం గుర్తించారు. పలు పంచాయతీల్లో పని ప్రదేశంలో నేమ్ బోర్డులు లేకపోయినా ఉన్నట్లు, ఆకాశ లక్కవరం పంచాయతీలో పాత నేమ్ బోర్డులను ఏర్పాటు చేసి




డబ్బులను కాజేసినట్లు గుర్తించారు. లక్కీవలస పంచాయతీలో చనిపోయిన వారికి పేరున మస్టర్లను నమోదు చేసి డబ్బులను డ్రా చేసినట్లు గుర్తించారు. ఆకాశలక్కవరం, లక్కీ వలస, చిన్న తుంగాం పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులపై ఏపీడి మళ్లీ ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ను ఇవ్వాలని పిడి సుధాకర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పిడి సుధాకర్ మాట్లాడుతూ పని ప్రదేశంలో ఎస్టిమేట్ కాపీ తప్పనిసరిగా ఉండాలని లేకపోతే వెంటనే చర్యలు తప్పవని ఉపాధి సిబ్బందిని హెచ్చరించారు. సుదీర్ఘకాలం ఇక్కడ పనిచేస్తున్న ఉపాధి సిబ్బంది బదిలీపై వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులకు అర్హులను ఎంపిక చేస్తే రెండు రోజుల్లో అపాయింట్మెంట్ ఇస్తానని, అనర్హులను ఎంపిక చేస్తే రెండు సంవత్సరాలైనా అపాయింట్మెంట్ ఇవ్వనని ఘాటుగా హెచ్చరించారు. సోషల్ ఆడిట్ బృందాలు డబ్బులు తీసుకొని ఆడిట్ ను సరిగా నిర్వహించడం లేదని నా దృష్టికి వచ్చిందని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శైలజ, రాధ, డివిఓ స్వరూప రాణి, హెచ్ ఆర్ మేనేజర్ శ్రావణ్, ఎంపీడీవో జయంత్ ప్రసాద్, ఎస్ ఆర్ పి ఎం .తిరుపతిరావు ఉన్నారు.

# గంజాయితో పట్టుబడితే రౌడీషీట్

*** డీఎస్పీ వివేకానంద * 21 కిలోల గంజాయి స్వాధీనం**

*** తొమ్మిది మందిపై కేసు * వీరంతా పాతనేరస్థులే**

**శ్రీకాకుళం క్రైం, మార్చి 29 (వార్త):** గంజాయితో ఎవరైనా పట్టుబడితే రౌడీషీట్ తెరుస్తామని డీఎస్పీ సీహెచ్ వివేకానంద హెచ్చరించారు. ఈ మేరకు శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. స్థానిక రెల్లవీధి సమీపంలో ఉన్న రోటరీ క్లబ్ శ్మశాన వాటికలో శనివారం కొందరు గంజాయి సరఫరా చేస్తున్నట్టు రెండో పట్టణ ఎస్ఐ ఆర్.సంతోష్‌కి సమాచారం వచ్చిందన్నారు. దీంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించగా అప్పటికే ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి విక్రయించేందుకు సిద్ధమవుతుండగా ఎస్ఐ సంతోష్ సిబ్బందితో వెళ్లి వారిని పట్టుకుని స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారన్నారు. గంజాం జిల్లాకు చెందిన కైలాష్ బెహరా, సంతోష్‌కుమార్ మహంతి ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి మన రాష్ట్రంలో విక్రయిస్తున్నారన్నారు. శ్రీకాకుళంలోని పాత్రునివలసకు చెందిన గుడియా కాళికి కైలాష్, సంతోష్ 21 కిలోల గంజాయిని విక్రయించారు. ఈ నెల 29న శనివారం కాళి కొనుగోలు చేసిన గంజాయిని విక్రయించేందుకు తనతో పాటు గంజాయి కొనుగోలు చేసి, అమ్మకాలు చేసేవారిని నగరంలోని రోటరీక్లబ్ శ్మశాన వాటిక వద్దకు రమ్మన్నాడు. దీంతో శ్రీకాకుళం నగరంలోని వైష్ణవవీధికి చెందిన బొత్తల చిన్నారావు, జలగడుగుల రాకేష్, మండలవీధికి చెందిన సైలాడ వేణుగోపాల్, కృష్ణాపార్క్ సమీపంలో ఉంటున్న కొత్తపల్లి భీమరాజు, పాత్రునివలసకు చెందిన యడ్ల దిలీప్‌కుమార్, గంగాడ లోకేష్ అక్కడికి చేరుకున్నారు. ఇదే సమయంలో ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసి వారిని పట్టుకున్నారు. వీరి నుంచి 21 కిలోల గంజాయి, ఐదు సెల్‌ఫోన్లు, రూ.400 స్వాధీనం చేసుకున్నారు. వీరందరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ తెలిపారు. అయితే ఈ కేసులో ఒడిశాకు చెందిన మరో వ్యక్తిని పట్టుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. గంజాయితో పట్టుబడిన తొమ్మిది మంది వివిధ కేసులో పాత నేరస్థులేనని డీఎస్పీ స్పష్టం చేశారు. సమావేశంలో టూటౌన్ సీఐ పి.ఈశ్వరరావు, ఎస్ఐ సంతోష్, హెచ్‌సీలు సత్యనారాయణ, కాంతారావు, సింహాచలం, సిబ్బంది పాల్గొన్నారు.




## నైతిక విజయం కూన రాజారావుదే



**శ్రీకాకుళం లీగల్, మార్చి 29 (వార్త):** శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నైతికంగా సీనియర్ న్యాయవాది కూన రాజారావు సాధించారని పలువురు న్యాయవాదులు విశ్లేషిస్తున్నారు. ఇటీవల జరిగిన శ్రీకాకుళం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 603 ఓట్లకు గాను 529 ఓట్లు పోలయ్యాయి. వీటిలో తంగి శివప్రసాదుకు 272 ఓట్లు, కూన రాజారావుకు 145 ఓట్లు, శిష్టు రమేష్‌కు 111 ఓట్లు వచ్చాయి. అయితే జిల్లా భారీ అసోసియేషన్లో ప్రాక్టీసింగ్, నాన్ ప్రాక్టీసింగ్ న్యాయవాదులు అని రెండు కేటగిరీలుగా ఉన్నారు. రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేసిన వారు 250 మంది వరకూ ఉంటారు. మిగతావారు నాన్ ప్రాక్టీసింగ్ కేటగిరీగా చెప్పుకోవచ్చు. వీరు ఏడాదికి ఒకసారి ఎన్నికల రోజు మాత్రమే జిల్లా బార్ అసోసియేషన్ హాలులో కనిపిస్తారు. ఓటు వేసిన అనంతరం వెళ్లిపోతారు అయితే ఈసారి ఎన్నికల ముందు కూన రాజారావు జూనియర్ న్యాయవాదులకు మహిళా న్యాయవాదులకు నిత్యం ప్రాక్టీస్ లో ఉపయోగపడే విధంగా రూ.1500విలువచేసే కొత్త నేర చట్టాలకు సంబంధించిన ఒక పుస్తకాన్ని అందరికీ పంపిణీ చేశారు ఈ పుస్తకం అనంతకాలంలోనే న్యాయవాదులు అందరి మన్ననలు పొందింది. రెగ్యులర్‌గా ప్రాక్టీస్‌కు కోర్టుకు వచ్చే న్యాయవాదులకే ఈ పుస్తకం విలువ తెలుస్తుంది. న్యాయవాదుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా కూన రాజారావుకు అందరి అభిమానాలు ఉన్నాయి. ఆ మేరకు ప్రాక్టీస్ చేసే న్యాయవాదులలో 145 మంది అతనికి ఓటు వేశారు. అంటే అతనికి సగానికి పైగా ప్రాక్టీస్ చేసే న్యాయవాదులు ఓట్లు వేసినట్టు భావించవచ్చు. ఈ నేపథ్యంలో అతను నైతికంగా విజయం సాధించినట్లు చెప్పుకోవచ్చు. మరో సీనియర్ న్యాయవాది రమేష్ కేవలం మూడో స్థానానికి పరిమితం అయ్యారు. అతను గతంలో ఏడుసార్లు అధ్యక్షుడిగా పనిచేసిన, ఈసారి మాత్రం మూడో స్థానానికి పరిమితమయ్యారు. గణనీయమైన తన రికార్డును కోల్పోయాడు. గెలుపు కోసం పోటీలో ఉన్న న్యాయవాదులు ప్రాక్టీస్‌లో లేని న్యాయవాదులను పిలిపించి ఓట్లు వేయించుకోవడంపై రోజు ప్రాక్టీస్‌కు వచ్చే న్యాయవాదుల్లో మొదటినుంచి అసంతృప్తి ఉంది. వారికి ఇక్కడ సమస్యలు సాధకబాధకాలు తెలియవని వారి సమస్యలు పరిష్కరించే వ్యక్తిని కాకుండా ఇతరులను ఎన్నుకోవడం చర్చనీయాంశమైంది.

## హైవేపై ప్రమాదం

*** జమ్ము జంక్షన్ వద్ద ఐదు లారీ ఢీ * ఇద్దరికి గాయాలు * మంచు కారణంగానే ప్రమాదం**

**శ్రీకాకుళం క్రైం/నరసన్నపేట, మార్చి 29 (వార్త):** నరసన్నపేట మండలంలోని జమ్ము జంక్షన్ ఫ్లై ఓవర్ వద్ద హైవేపై శనివారం రాత్రి ఐదు లారీలు ఒకదానిని మరొకటి ఢీకొన్నాయి. శ్రీకాకుళం నుంచి టెక్కలి వైపు హైవేపై జమ్ము జంక్షన్ ఫ్లై ఓవర్ దాటే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదానికి గురైన లారీని హైవే అధికారులు క్రేన్ సాయంతో తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమయంలో ఇతర వాహనాలను నిలుపుదల చేసేందుకు చిన్న సూచికలు ఏర్పాటు చేశారు. దాన్ని గమనించకుండా ఒడిశాకు చెందిన ట్యాంకర్ ఉదయం ప్రమాదానికి గురైన లారీని ఢీకొంది. అదే సమయంలో ఒకేసారి వెనుక నుంచిమరో నాలుగు లారీలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. డ్రైవర్లు ఉన్న వైపు లారీలు స్వల్పంగా దెబ్బతినడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా ప్రాంతానికి సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ దుర్గాప్రసాద్ చేరుకుని క్షతగాత్రులను రిమ్స్‌కు తరలించారు. దట్టంగా పొగమంచు కురవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ఈ ప్రమాదం జరిగి వుంటుందని పోలీసులు భావిస్తున్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబానికి సిరిపురం పరామర్శ



**ఎల్‌ఎన్‌పేట/హిరమండలం, మార్చి 29 (వార్త):** హిరమండలం మాజీ ఎంపీపీ ప్రతినిధి గవర చిట్టిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులను శ్రీకాకుళం జిల్లా బీజేపి అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి వాన సోమేశ్వరరావు తదితరులు పరామర్శించి తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. వారి వెన్తంట బీజేపీ నాయకులు వాన వెంకటరమణ, గండివలస సోమేశ్వరరావు, మహంతి రవి, రెల్ల డిల్లేశ్వరరావు, పనుకు సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రత్తకన్నలో మరో జింక మృత్యువాత



**ఇచ్ఛాపురం, మార్చి 29 (వార్త):** మూడు రోజులు క్రితం మున్సి పాలిటీలో రత్తకన్న గ్రామం వద్ద కుక్కల దాడిలో జింక మృతి చెందిన ఘటన మరవకు ముందే సుమారు 3 సంవత్సరంల వయస్సు గల మరో ఆడజింక పిల్ల మృతి చెందింది. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురళీ క్రిష్ణం నాయుడు ఆదేశాల ప్రకారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాము, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సురేష్, సిబ్బంది మృతి చెందిన జింకను పరిశీలించారు. అనంతరం బెల్లుపడ వెటర్నరీ సిబ్బంది ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి జింకను ఖననం చేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546